సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
మంగళవారం, 01.09.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 302
పేజీలు: 08 వెల: రూ. 5

# పదవులు ఎక్కడ?

## కాంగ్రెస్ కేడర్‌లో అసంతృప్తి

- అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా పోస్టుల్లేవ్?
- నామినేటెడ్ పదవుల భర్తీపై తీవ్ర నిరాశ
- కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, డీసీసీబీలు, పీఏసీఎస్‌లలో ఖాళీలే..
- సిఫార్సుల విషయంలో ఎమ్మెల్యేల వెనకడుగు
- పట్టించుకోని కాంగ్రెస్ అధిష్టానం..



**ముద్ర డెస్క్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా.. పార్టీ కోసం కష్టపడిన ద్వితీయ శ్రేణి నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కకపోవడం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. కార్పొరేషన్ ఛైర్మన్లు, మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ సంస్థలు, దేవాలయ ట్రస్ట్ బోర్డులు, డీసీసీబీలు, పీఏసీఎస్‌లతో పాటు వందలాది పదవులు ఇంకా పూర్తిస్థాయిలో భర్తీ కాలేదు. దీంతో అధికారంలోకి తీసుకురావడానికి శ్రమించిన కేడర్‌లో అసంతృప్తి పెరుగుతోంది.

**పేర్లు పంపేందుకు ఎమ్మెల్యేల వెనకడుగు**

నామినేటెడ్ పోస్టుల భర్తీపై పార్టీ రాష్ట్ర నాయకత్వం పలుమార్లు సమావేశాలు నిర్వహిస్తున్నా.. నియోజకవర్గ స్థాయిలో నిర్ణయాలు ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ కోసం కష్టపడిన పాత కార్యకర్తలకే 70 శాతానికి పైగా పదవులు ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ చెబుతున్నప్పటికీ.. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జుల నుంచి సిఫార్సు జాబితాలు సకాలంలో రాకపోవడం ఆలస్యానికి కారణమవుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఒక్క పోస్టు.. పదుల సంఖ్యలో ఆశావహులు**

నియోజకవర్గాల్లో అంతర్గత వర్గపోరు కూడా పోస్టుల భర్తీకి అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. ఒక్క పదవికి పలువురు నేతలు పోటీ పడుతుండటంతో.. ఒకరి పేరును సిఫార్సు చేస్తే మరో వర్గం దూరమవుతుందనే భయం ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల్లో నెలకొంది. దీంతో పేర్లను పంపకుండా నిర్ణయాలను వాయిదా వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**చేరికల నేతలకు అసంతృప్తి**

బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు మిగతా 02లో

## సాగులో తెలంగాణ నెంబర్ 1

### పంట ఉత్పత్తుల్లో సరికొత్త రికార్డులు

### రెండున్నరేళ్లలో వ్యవసాయానికి రూ.1.70 లక్షల కోట్ల ఖర్చు

- రుణమాఫీ తో 25 లక్షల రైతు కుటుంబాలకు రుణ విముక్తి
- రైతు భరోసాతో పెట్టుబడి సాయం
- రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**ముద్ర, హైదరాబాద్ :** వరిధాన్యం ఉత్పత్తి, దిగుబడిలో పంజాబ్‌ను వెనక్కి నెట్టి తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. ఒకప్పుడు వలసలు, కరువు, సాగునీటి కొరతతో సతమతమైన రాష్ట్రం.. ఇప్పుడు దేశానికి ధాన్య భాండాగారంగా ఎదుగుతోంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు అనుకూల విధానాలతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతూ.. వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. రైతుకు పెట్టుబడి సాయం నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశలో అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఏకంగా రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది. రైతు భరోసా, రైతు బీమా, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, సన్నవడ్లకు బోనస్, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, ప్రకృతి విపత్తుల్లో నష్టపోయిన రైతులకు పరిహారం, ఆధునిక గోదాములు, పంటల వైవిధ్యీకరణ, ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం వంటి చర్యలతో వ్యవసాయ రంగానికి సర్కారు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

**భారీగా పెరిగిన సాగు విస్తీర్ణం**

వ్యవసాయ ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానానికి దూసుకెళ్తోంది. 2023–24లో 209.62 లక్షల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం 2024–25లో 220.77 లక్షల ఎకరాలకు చేరింది. ఫలితంగా మొత్తం పంటల ఉత్పత్తి 296.17 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 320.62 లక్షల మిగతా 02లో

---

## మార్పు దిశగా తెలంగాణ రాజకీయం

అందులో నా పాత్ర కీలకం..



- అసెంబ్లీలో నిజాయితీ పరులే ఉండాలి
- డబ్బున్న నేతలు వ్యాపారాలు చేసుకోవచ్చు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం
- వైఎస్ఆర్సీపీ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

02

## ఏపీకి కృష్ణాజలాలా?

మన ప్రాజెక్టులు ఎండబెడుతున్నడు: హరీశ్ రావు



- ఏపీకి నీటి తరలింపుపై నిలదీత
- తెలంగాణ ప్రాజెక్టులు ఎండబెడుతున్నారు
- కృష్ణా నీటి హక్కులపై ప్రశ్నలు
- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఆగ్రహం

03

## యూత్ కాంగ్రెస్ వర్సెస్ బీజేవైఎం

03

పోటాపోటీ నిరసనలతో నాంపల్లి హీట్..



- బీజేపీ ఆఫీసు ముట్టడికి యూత్ కాంగ్రెస్ యత్నం..
- పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్

## ఉగ్రవాదం అంతం.. భారత్ లక్ష్యం

02

బిష్కెక్ లో షాంఘై సహకార సంస్థ సమావేశం



- శిఖరాగ్ర సదస్సులో భారత నిర్ణయమే కీలకం
- ప్రపంచ చూపు అంతా ఈ భేటీపైనే
- బిష్కెక్ లో ఒకే వేదికపై మోదీ, జిన్ పింగ్, పుతిన్

---

## పేదల ఆరోగ్యానికి అండ

ఆరోగ్య తెలంగాణే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం

- ఇటీవలే ప్రారంభమైన సనత్ నగర్ టిమ్స్
- శరవేగంగా రూ.2700 కోట్లతో ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం
- ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు
- డిజిటల్ హెల్త్ వేగవంతం
- ట్రామా, క్యాన్సర్ కేంద్రాల విస్తరణ

02




## కరువు నేలపై

# కృష్ణమ్మ పరవళ్లు

### వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్ 1ను ప్రారంభించిన చంద్రబాబు

- మార్కాపురం ప్రజల్లో హర్షం
- కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం
- 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు
- 4 లక్షల మందికి తాగునీరు..
- చంద్రబాబు కీలక ప్రకటన
- నల్లమలసాగర్‌కు 10.70 టీఎంసీల నీరు..
- వెలిగొండకు కొత్త కళ



**ముద్ర, అమరావతి :** మార్కాపురం జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను సీఎం చంద్రబాబు ప్రారంభించి.. జాతికి అంకితం చేశారు. 'వెలిగొండ జలసిరులు– అభివృద్ధికి రెక్కలు' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించింది. కృష్ణమ్మకు చంద్రబాబు జలహారతి ఇచ్చి.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. స్థానిక రైతులతో కలిసి గేట్లు ఎత్తి నీటిని సీఎం విడుదల చేశారు. కృష్ణాజలాలు తమ ప్రాంతానికి రావడంతో మార్కాపురం ప్రజలు, రైతులు పులకించిపోయారు. గంటవానిపల్లి సమీపంలో వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద సీఎం చంద్రబాబు మిగతా 02లో

## మరో నిర్భయ

02

- కదిలే బస్సులో గ్యాంగ్ రేప్
- ఘాతుకానికి పాల్పడ్డ డ్రైవర్, కండక్టర్
- బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు..
- నిందితుల అరెస్ట్




## ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
మంగళవారం 01.09.2026
www.mudranews.in | @mudranews



## ప్రాణాయామం : ఒత్తిడిని తగ్గించుకోండి



రోజూ కొంత సమయం శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళనను కొంతమేర తగ్గించుకోవడానికి ఉపయోగపడవచ్చు.

# కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్లు



**(మొదటి పేజీ తరువాయి)**
నిర్వహించిన జలహారతిని సభా ప్రాంగణం నుంచి వారు ఆసక్తిగా తిలకించారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రాద్, ఎంపీ శ్రీనివాసరెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు హాజరయ్యారు. జలహారతి ఇచ్చే ప్రదేశం వద్ద చంద్రబాబుకు తమ సాంప్రదాయ పద్ధతిలో గిరిజన మహిళలు స్వాగతం పలికారు. జలహారతి అనంతరం ముఖ్యమంత్రికి శ్రీశైలం మల్లిఖార్జునస్వామి చిత్రపటాన్ని పండితులు అందించారు.
ఈ ప్రాజెక్టుతో మార్కాపురం ప్రాంతంతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు ప్రభావిత ప్రాంతాలకు కొత్త జీవం రానుంది. తొలి దశ ప్రారంభం ద్వారా 10.70 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు విడుదల చేశారు. మొదటి విడతలో సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల జనాభాకు తాగునీరు అందించనున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలను తరలించి నల్లమలసాగర్‌లో నిల్వచేసి ప్రధాన కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాలకు ప్రయోజనం కలగనుంది.

# ఢిల్లీలో మరో నిర్భయ

**ముద్ర, ఢిల్లీ:**
దేశ రాజధాని ఢిల్లీలో దారుణం చోటు చేసుకుంది. నిర్భయ తరహాలో మరో ఘటన జరిగింది. అయితే ఈ దారుణం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కశ్మీర్ గేట్ ప్రాంతంలో కదులుతున్న ప్రైవేట్ బస్సులో బాలికపై సామూహిక అత్యాచారానికి కండక్టర్, డ్రైవర్ పాల్పడ్డారు. ఆగస్టు 4వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు బస్సు డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్‌ను అరెస్ట్ చేశారు. ఈ బస్సును సీజ్ చేశారు. బాధితురాలి స్వస్థలం.. ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురి జిల్లా అని పోలీసులు వెల్లడించారు.

**పోలీసుల కథనం ప్రకారం..**
ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పుర్‌కు చెందిన 16 ఏళ్ల బాలిక.. కుటుంబ సభ్యులతో ఘర్షణ పడింది. అనంతరం వారికి చెప్పకుండా.. న్యూఢిల్లీ సమీపంలోని నోయిడాలో తన బంధువు ఇంటికి బయలుదేరింది. అయితే భారీ వర్షం, చీకటి కావడంతో.. పొరపాటున పరి చౌక్ వద్ద బస్సు దిగింది. మరో బస్సు కోసం ఆమె ఎదురు చూడసాగింది. ఇంతలో స్లీపర్ బస్సు అటు వైపు వచ్చింది. ఈ బస్సు నోయిడా వైపు వెళ్తాందా? అని కండక్టర్‌ను అడిగింది. అతడు అవునని సమాధానం ఇవ్వడంతో.. ఆమె బస్సు ఎక్కింది. దీంతో ఆ బస్సులో ఆమెపై కండక్టర్, డ్రైవర్ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం అర్ధరాత్రి కశ్మీర్‌గేట్ వద్దనున్న రింగ్ రోడ్డు సమీపంలో ఆమెను నిందితులు వదిలి పారిపోయారు. దాంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ బస్సును తిమర్‌పూర్ వద్ద పోలీసులు అడ్డగించి.. నిందితులను అరెస్ట్ చేశారు. ఆ బాలికను ఎక్కించుకుని దాదాపు 47 కిలోమీటర్ల మేర ఈ బస్సు ప్రయాణించి.. మళ్లీ కశ్మీర్ గేట్ చేరుకుందని పోలీసులు వివరించారు.

# ఉగ్రవాదం అంతం భారత్ లక్ష్యం

**ముద్ర, ఢిల్లీ :**
బిష్కెక్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సంస్థ (SCO) శిఖరాగ్ర సదస్సుపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది. ఈ సమావేశంలో భారత వైఖరి, నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రతకు భారత్ ప్రాధాన్యం ఇవ్వనుంది. ఒకే వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి అగ్రనేతలు పాల్గొనడం ఈ భేటీకి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సభ్య దేశాల మధ్య బహుముఖ సహకారాన్ని పెంపొందించడంపై నేతలు చర్చించనున్నారు.
ప్రాంతీయ భద్రత, ఉగ్రవాద నిర్మూలనతో పాటు వాణిజ్య విస్తరణ, ఇంధన భద్రత, రవాణా అనుసంధానం, డిజిటల్ సహకారం, పశ్చిమాసియా పరిస్థితులు వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సభ్య దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై కూడా దృష్టి సారించనున్నారు. మొత్తంగా, ఉగ్రవాదంపై కఠిన వైఖరితో పాటు ప్రాంతీయ శాంతి, భద్రత, ఆర్థికాభివృద్ధి దిశగా భారత్ తన ప్రాధాన్యతలను స్పష్టంగా చాటే అవకాశం ఉంది.

# సాగులో తెలంగాణ నెంబర్ 1

**(మొదటి పేజీ తరువాయి)**
మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇందులో వరి సాగు విస్తీర్ణం 118.11 లక్షల ఎకరాల నుంచి 127.03 లక్షల ఎకరా లకు చేరగా.. ధాన్యం ఉత్పత్తి 260.88 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 284.16 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. 2024-25 వానాకాలంలో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి ఏకంగా 153 లక్షల టన్నుల ధాన్యం పండించడం రాష్ట్ర వ్యవసాయ చరిత్రలోనే ఓ రికార్డుగా నిలిచింది. గత యాసంగిలో తెలంగాణ మరో మైలురాయిని అధిగమించింది. ఏకంగా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది.

**రైతు భరోసాతో పెట్టుబడి సాయం**

వ్యవసాయ పెట్టుబడికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. పెట్టుబడుల కోసం అన్నదాతలు ఇబ్బందులు పడకుండా రైతు భరోసా సాయం అందిస్తూ వస్తోంది. రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులను జమ చేస్తుండడంతో వాటితో విత్తనాలు, ఎరువుల కొనుగోలు వంటి అవసరాలు తీరుతుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2025-26 వానాకాలంలో 69.39 లక్షల మంది రైతులకు రూ.8,744 కోట్లు, 2025-26 యాసంగిలో 71.05 లక్షల మంది రైతులకు రూ.5,700 కోట్లు రైతు భరోసా కింద జమ చేసింది. అనంతరం 2026-27 వానాకాలం కోసం 73.32 లక్షల మంది రైతులకు కోటిన్నర ఎకరాలకు రూ.9,000 కోట్లను తొమ్మిది విడతల్లో విడుదల చేసింది.

**రూ.20,616 కోట్ల రుణమాఫీ**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రూ.2 లక్షల వరకు పంట రుణాలను ఒకేసారి మాఫీ చేసింది. మూడు విడతల్లో అమలు చేసిన ఈ కార్యక్రమంలో దాదాపు 25 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణభారం తొలగించింది. ఇదే సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూ ప్రతి ఏడాది రూ.10,444 కోట్ల సబ్సిడీ భరిస్తోంది. విద్యుత్ పంపుసెట్లకు సౌరశక్తి వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా రైతు కుటుంబాలకు భరోసాగా రైతు బీమా పథకం అమలు చేస్తోంది. 42.16 లక్షల మంది రైతుల తరఫున ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించింది. ఎల్‌ఐసీతో చర్చించి ఒక్కో రైతు ప్రీమియాన్ని రూ.3,400 నుంచి రూ.3,225కు తగ్గించింది. 2025-26లో మరణించిన రైతుల కుటుంబాలకు సుమారు రూ.600 కోట్ల బీమా పరిహారం అందించింది. రైతు ఏ కారణంతో మరణించినా కుటుంబానికి రూ.5 లక్షలు బీమా సాయం అందేలా ముందుకు సాగుతోంది.

**ధాన్యం కొనుగోళ్లలో రికార్డు**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు కొత్త రికార్డులు నమోదు అయ్యాయి. గత రెండున్నరేళ్లలో రూ.82,840 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. 2025-26లో వానాకాలం, యాసంగి కలిపి సుమారు 1.51 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, 26 లక్షల మందికి పైగా రైతులకు రూ.36 వేల కోట్లకు పైగా చెల్లించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ వాటా 60 శాతానికి పైగా ఉంది. 2026 యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.11,903 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. అకాల వర్షాలతో తడిసిన దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసింది.

**సన్నవడ్లకు బోనస్**

సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తోంది. 2025-26 సీజన్‌లో రైతులకు రూ.1,954 కోట్ల బోనస్ చెల్లించింది. రానున్న వానాకాలంలో 69 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, అందులో 38.19 లక్షల ఎకరాల్లో ఏడు రకాల సన్న వడ్ల సాగుకు ప్రాధాన్యం ఇస్తోంది. రైతులకు అవసరమైన విత్తనాల కంటే అధిక నిల్వలను ప్రభుత్వం సిద్ధం చేసి ఉంచింది. అదే విధంగా వడగండ్లు, భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది. గత ఏడాది 94,462 మంది రైతులకు రూ.95.39 కోట్ల పరిహారం, ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన 36,449 మంది రైతులకు రూ.44.19 కోట్ల పరిహారం చెల్లించి ఆసరాగా నిలిచింది. ఇదిలా ఉండగా ధాన్యం నిల్వ, రవాణాను ఆధునీకరించేందుకు ప్రభుత్వం సైలో వ్యవస్థలు, ఆటోమేటిక్ ఉష్ణోగ్రత నియంత్రణ గోదాములు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 1,167 గోదాములు, 24.85 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం ఉంది. 49 కొత్త గోదాముల నిర్మాణం కొనసాగుతుండగా, మరో 50 గోదాములకు భూసేకరణ జరుగుతోంది.

**ఆయిల్‌పామ్, సేంద్రియ సాగుకు ఊతం**

రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆయిల్‌పామ్ సాగును ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం 79,448 మంది రైతులు 2.94 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తుండగా, దేశంలో 36 శాతం విస్తీర్ణంతో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. కోహెడలో రూ.2,300 కోట్లతో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, నర్మెటలో రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ పరిశ్రమ, రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయ మార్కెట్లు, పీఏసీఎస్‌ల ద్వారా డిజిటల్ సేవలు వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



# పేదల ఆరోగ్యానికి అండ

**ముద్ర, హైదరాబాద్ :**
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం వైద్యరంగాన్ని బలోపేతం చేస్తోంది. అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం, పెద్దఎత్తున వైద్య సిబ్బంది నియామకాలు, జిల్లా స్థాయికి ప్రత్యేక వైద్య సేవల విస్తరణ, డిజిటల్ ఆరోగ్య సేవల అమలుతో ప్రభుత్వ వైద్య వ్యవస్థకు కొత్త రూపు తీసుకొస్తోంది. అత్యవసర, సంక్లిష్ట వైద్యం కోసం హైదరాబాద్‌కు పరుగులు తీయాల్సిన పరిస్థితిని తగ్గించి.. జిల్లాల్లోనే మెరుగైన వైద్యం అందించేలా మౌలిక వసతులను విస్తరిస్తోంది. వైద్య ఖర్చులతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న భారాన్ని తగ్గించడంతో పాటు.. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

**డిజిటల్ హెల్త్**
రాష్ట్రంలో ఆరోగ్య సేవలను సాంకేతికతతో అనుసంధానించే దిశగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం చేపడుతోంది. 'ఈ-ఆరోగ్యం' యాప్‌ను 'ఈ-ఔషధి' పోర్టల్‌తో అనుసంధానం చేయడం ద్వారా రోగుల ఆరోగ్య చరిత్ర, మందుల లభ్యతను ఒకే వ్యవస్థలోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే నాలుగు లక్షల డిజిటల్ హెల్త్ ప్రొఫైళ్లు సిద్ధమయ్యాయి. సంక్షేమ గురుకులాల్లోని 8.5 లక్షల మంది విద్యార్థులకు కూడా సమగ్ర ఆరోగ్య ప్రొఫైళ్లు రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్య సేవలను మెరుగు పరిచేందుకు హాస్పిటల్స్ లో భారీగా నియమకాలకు చర్యలు చేపడుతోంది. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఆల్వాల్, సనత్‌నగర్, ఎల్‌బీనగర్ టిమ్స్ ఆస్పత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి కలిపి 6,278 పోస్టుల భర్తీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాల్లో నియామకాలు చేపట్టనుండగా, నిర్వహణ కోసం ఏటా రూ.1,075 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. ఒక్కో టిమ్స్ ఆస్పత్రిలో వెయ్యి పడకలు, 300 ఐసీయూ బెడ్లు, సూపర్ స్పెషాలిటీ విభాగాలతో పాటు అవయవ మార్పిడి సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా వందేళ్లకు పైగా హైదరాబాద్ నగరంలో వైద్య సేవలు అందిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి ప్రస్తుత అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణానికి రూ.2700 కోట్లను ప్రజా ప్రభుత్వం కేటాయించింది. గోషామహల్ ప్రాంతంలో 26 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో 2 వేల పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్ ను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

**వైద్య ఖర్చులకు అండ**
ఖరీదైన వైద్యం పేదలకు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్దఎత్తున ఆర్థిక సాయం అందిస్తోంది. 2023, డిసెంబరు 7 నుంచి 2026 ఆగస్టు 12 వరకు 5,18,186 మందికి రూ.2,526.12 కోట్ల సాయం అందించింది. ఇదిలా ఉంటే సీఎంఆర్‌ఎఫ్ వైద్య రీయింబర్స్ మెంట్ ద్వారా 4,78,789 మంది పేద రోగులకు రూ.1,635.34 కోట్లు అందించగా.. మరో 39,712 మందికి రూ.798.41 కోట్ల విలువైన ఎల్ఓసీలు జారీ చేసింది. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నిమ్స్‌లో ఇప్పటి వరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తిచేసి కీలక మైలురాయిని అధిగమించింది.

**అందుబాటులోకి ఐవీఎఫ్ సేవలు**
ఖరీదైన ఐవీఎఫ్ సేవలను ప్రజా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గాంధీ, పెట్లబుర్జు ఆస్పత్రుల్లో ఉచిత ఐవీఎఫ్ సేవలు ప్రారంభించారు. వరంగల్ ఎంజీఎంలోనూ త్వరలో అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఫర్టిలిటీ వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సంతాన కష్టాలు ఉన్న పేదలకు ఈ సేవలు ఉపయోగ కరంగా మారాయి. ఇదిలా ఉండగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం ఎంతగానో ఉపయోగకరంగా మారింది. మరో 163 కొత్త చికిత్సలను ఈ పథకంలో చేర్చడంతో పాటు వేలాది చికిత్సల ప్యాకేజీలను సవరించారు.

**డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు**
జిల్లా కేంద్రాల్లోనే క్యాన్సర్ చికిత్సలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. డే కేర్ క్యాన్సర్ కేంద్రాలతో కేన్సర్ ట్రీట్‌మెంట్ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ వరకు రావాల్సిన అవసరం లేకుండా పోయింది. జిల్లాల్లోనే కీమో థెరపి చికిత్స అందించేలా ఏర్పాట్లు చేశారు. దయాలసిస్ చేయించుకోవాలంటే వాస్క్యులర్ యాక్సెస్ పాయింట్ తప్పనిసరి. అదేవిధంగా జిల్లాల్లోనూ దయాలసిస్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. ప్రతి జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. సెంట్రల్ మెడిసిన్ స్టోర్లు ఏర్పాటుతో మందుల కొరత లేకుండా చేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించేందుకు రాష్ట్ర, జాతీయ రహదారులపై 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఎమర్జెన్సీ ఉన్న పేషెంట్లను గోల్డెన్ హవర్‌లోనే ఆసుపత్రులకు చేర్చడమే లక్ష్యంగా అత్యవసర సేవలను బలోపేతం చేస్తూ 213 కొత్త అంబులెన్సులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రభుత్వ చర్యలతో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్ గిరిజన ప్రాంతాల్లో 20 నిమిషాల నుంచి 14 నిమిషాలకు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గింది. ఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించేలా ప్రభుత్వం ముందుకుసాగుతున్నది. మరో 77 అంబులెన్స్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.

**కొత్త కాలేజీల ఏర్పాటు**
వైద్య విద్య విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. కొత్తగా 9 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్, 28 పారామెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసింది. గత రెండేళ్లలో 9 వేలకు పైగా వైద్య పోస్టులు భర్తీ చేయగా, మరో 7 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. దేశంలోనే తొలి ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ను హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. వృద్ధుల కోసం జెరియాట్రిక్ క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చారు

# మార్పు దిశగా తెలంగాణ రాజకీయం

**ముద్ర, హైదరాబాద్:**
రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు స్పష్టమైన మార్పు దిశగా పయనిస్తాయని, రాబోయే రోజుల్లో రాజకీయాల్లో మార్పులు తీసుకువచ్చి పేదవారికి సేవ చేయాలని భావిస్తున్నానన్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరం అయితే నిజాయితీపరులైన వారిని అసెంబ్లీలో అడుగుపెట్టేలా చేస్తానన్నారు. ఈ మార్పులో నా పాత్ర కీలకంగా ఉండబోతోందని డబ్బుల కోసం రాజకీయం చెయ్యడానికి వచ్చిన వాళ్ళు శాశ్వతంగా ఉండలేరని డబ్బులే కావాలనుకునే వారు వ్యాపారం చేసుకోవాలన్నారు. వ్యవస్థ మొత్తం అవినీతి మయం అయ్యాయిందని అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడుతుంటే పేదలకు న్యాయం ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. అవినీతి గ్రామీణ ప్రాంతం వరకు పాకిందన్నారు. వైఎస్ఆర్‌సీపీ పార్టీ ఎన్ఆర్ఐ టీమ్ ఏర్పాటు చేసిన ట్విట్టర్ స్పేస్ లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరై సంచలన వ్యాఖ్యలు చేశారు.

అందుకే ప్రతి విషయాన్ని మాట్లాడుతున్నా..
తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని రాజకీయ నాయకుల ఆలోచన విధానం, వ్యవస్థ మారాలన్నారు. మార్పు దిశగా అడుగులు వేస్తున్నానని అందుకే గత కొన్ని నెలలుగా నేను ప్రతి విషయాన్ని మాట్లాడుతున్నానన్నారు. పదవుల కంటే రాజకీయ నాయకుల ఆలోచనా విధానం, వ్యవస్థలో మార్పు రావడమే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక చేత్తో రైతు బంధు లాంటి పథకాల ద్వారా డబ్బులు ఇస్తూ, మరో చేత్తో బెల్ట్ షాపుల ద్వారా ఆ సొమ్మును గుంజుకోవడం సరికాదని కోమటిరెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను పూర్తిగా ఎత్తివేయించగలిగానని, ప్రజలకు నష్టం కలిగించే చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**ఆయన ఆశీర్వాదం వల్లే**
వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటే తనకు చాలా అభిమానం అని ఆయన ఎప్పటికీ నా గుండెల్లో ఉంటారన్నారు. పేద ప్రజల కోసం ఆయన తీసుకువచ్చిన కార్యక్రమాలు ఎప్పటికీ మర్చిపోలేం. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి కార్యక్రమాలు చేశారు. వైఎస్సార్ ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక కుటుంబ సభ్యుడిగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన లాంటి మరొక లీడర్ లేనే లేడన్నారు. తెలంగాణ ఏర్పడినా ఆయన అంటే మాకు ఎనలేని అభిమానం ఉందని తెలంగాణ ఉద్యమం పీక్స్ లో ఉన్న సమయంలో మా గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేశామమని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే రాజశేఖర్ రెడ్డి టీమ్ అని అంటారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవాళ ఈ స్థాయిలో ఉన్నారంటే అది వైఎస్సార్ ఆశీర్వాదమేనన్నారు. రాజశేఖర్ రెడ్డి ఇన్ఫిరేషన్ తోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను.

**బకాయిలు చెల్లించని ప్రభుత్వం..**
ఫీజు రీయింబర్స్ మెంట్ రాను రాను మిస్ యూజ్ అవుతోందని కోమటిరెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసమే ఇంజనీరింగ్ కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయని సరైన మౌళిక వసతులు లేకుండానే ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చాయన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సమయానికి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమేమో అప్పుల్లో ఉంది. ఫీ రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. సరైన రీతిలో మానిటరింగ్ ఉంటే ఇది చాలా మంచి పథకం అన్నారు. ఫీజు రీయింబర్స్ ఖర్చు అని అనుకోవద్దు. ఇది మన యువతపై పెడుతున్న ఇన్వెస్ట్ మెంట్ అనుకోవాలి.

# పదవులు ఎక్కడ?

**(మొదటి పేజీ తరువాయి)**
ప్రాధాన్యత లభిస్తోందని.. విపక్షంలో ఉన్న సమయంలో కేసులు, ఒత్తిళ్లు ఎదుర్కొంటూ పార్టీ కోసం పోరాడిన పాత కేడర్‌కు మాత్రం గుర్తింపు దక్కడం లేదనే భావన కార్యకర్తల్లో బలపడుతోంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, స్థానిక సీనియర్ నేతల మధ్య సమన్వయం కొరవడటంతో పేర్ల ఎంపిక మరింత క్లిష్టంగా మారుతోందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

**కేడర్ సైలెంట్.. పార్టీకి కొత్త సవాల్**
అధికారంలోకి వచ్చినా తమకు రాజకీయ గుర్తింపు దక్కకపోవడంతో గ్రామ, మండల స్థాయిలో కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సభ్యత్వ నమోదు, ప్రభుత్వ పథకాల ప్రచారం, రాజకీయ ప్రత్యర్థులపై పోరాటంలో గతంలో కనిపించిన ఉత్సాహం ఇప్పుడు తగ్గుతోందని అంటున్నారు. ప్రభుత్వ విజయాల కంటే అంతర్గత విభేదాలే ఎక్కువగా చర్చకు వస్తుండటం పార్టీ ప్రతిష్ఠపైనా ప్రభావం చూపుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇకనైనా భర్తీ పూర్తి చేయాలి
కేడర్‌లో అసంతృప్తి మరింత పెరగకుండా నామినేటెడ్ పోస్టుల భర్తీని వేగంగా పూర్తి చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. ఎమ్మెల్యేల రాజకీయ సమీకరణాలకు కాకుండా.. విపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిజంగా పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రానున్న రోజుల్లో కేడర్ నిరాసక్తత కాంగ్రెస్‌కు రాజకీయంగా సవాలుగా మారే అవకాశముందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
మంగళవారం 1.09.2026
www.mudranews.in | @mudranews



ప్రాణాయామం : ఉదయాన్నే ప్రశాంతంగా కూర్చోండి

నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు ప్రశాంతమైన వాతావరణంలో కూర్చొని ప్రాణాయామం చేయడం ద్వారా రోజును ప్రశాంతంగా ప్రారంభించవచ్చు.



# కేసీఆర్ కోసం ఇప్పటివరకు రూ.21 కోట్ల ఖర్చు

**సీఎం రేవంత్‌రెడ్డి**

**కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి**



**ముద్ర, హైదరాబాద్:** రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. "అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయింది? మేం రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలి.

హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలి.

ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో రూ.3000 కోట్లతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఎల్బీనగర్ టిమ్స్‌కు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. తెలంగాణ అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబాన్ని కేసీఆర్ పట్టించుకోలేదు. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో ఈ దేశంలో ఏ నాయకుడు ఆ ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరింది.

కేసీఆర్ 1000 రోజుల్లో ఒక కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నారన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## చెస్ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్‌కు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఘన సన్మానం



**ముద్ర, హైదరాబాద్ :** ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో ఇటీవల నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో రజత, కాంస్య పతకాలు సాధించి తెలంగాణకు, దేశానికి గర్వకారణంగా నిలిచిన అంతర్జాతీయ చెస్ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (SATG) అధికారులు ఘనంగా సన్మానించారు. యూరప్ లో జరిగిన పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి స్వదేశానికి తిరిగి వచ్చిన రాజా రిత్విక్ సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి, ఐఎఫ్ ఎస్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రాజా రిత్విక్ వరుస విజయాలు తెలంగాణ యువతలో ఉన్న అపార క్రీడా ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తూ ప్రపంచ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తూనే అంతర్జాతీయ చెస్ రంగంలో విశిష్ట విజయాలు సాధించడం రాజా రిత్విక్ క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనమన్నారు. కోచ్ శ్రీ ఎన్. రామరాజు, ఉక్రెయిన్ కు చెందిన సూపర్ గ్రాండ్ మాస్టర్ అలెగ్జాండర్ గోలోష్చపోవ్ మార్గదర్శకత్వంలో ఆయన సాధిస్తున్న విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇటీవల ఫ్రాన్స్ లో జరిగిన మెన్యారెస్ ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ లో రాజా రిత్విక్ 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి అపరాజితుడిగా నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం స్పెయిన్ లో నిర్వహించిన పోంటెవెడ్రా ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ లో కూడా 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రాజా రిత్విక్ మాట్లాడుతూ, తనకు నిరంతరం ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరిన్ని విజయాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ క్రీడా రంగ ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికలపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న రాజా రిత్విక్ కు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

**నల్గొండలో తీవ్ర ఉద్రిక్తత**
**మంత్రి కోమటిరెడ్డి కార్యాలయం దగ్గర బీజేపీ ఆందోళన**
**పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు**



**ముద్ర, నల్లగొండ:** నల్లగొండలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద బీజేపీ నేతలు ఆందోళన చేపట్టడంతో వివాదం మొదలైంది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మంత్రి క్యాంప్ కార్యాలయంపై కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేసినట్లు సమాచారం.ఆందోళనలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మతో పాటు క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఫ్లెక్సీని దహనం చేసినట్లు తెలుస్తోంది. దీంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.బీజేపీ నేతల ఆందోళనపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు అనంతరం బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనకు దిగినట్లు సమాచారం. ఇరువర్గాల మధ్య వాగ్వాదం కాస్తా ఘర్షణకు దారితీసింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై కూడా కోమటిరెడ్డి వర్గానికి చెందిన కార్యకర్తలు దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో ఇంట్లోని ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు భారీగా పోలీసులను మోహరించారు. ఘటనకు దారితీసిన కారణాలు, దాడుల్లో పాల్గొన్న వారిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. నల్లగొండ చోటుచేసుకున్న ఈ పరిణామాలతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

## బాహ్య మూల్యాంకన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి



**ముద్ర, హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఏ-1, ఎస్ఏ-2 పరీక్షల సమాధాన పత్రాలను ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో మూల్యాంకనం చేయించే విధానాన్ని పునరాలోచించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహె చ్ఎస్ఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి, విద్యాశాఖ కార్యదర్శికి లేఖలు పంపినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు.టీచర్లను సంప్రదించకుండా ఏకపక్షంగా బాహ్య మూల్యాంకన విధానాన్ని అమలు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు వెళ్లి పేపర్లు దిద్దితే బోధనకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులపై అదనపు పనిభారం ఉందని, బాహ్య మూల్యాంకనానికి ఖర్చయ్యే సుమారు రూ.10 కోట్లను పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతో సమగ్ర చర్చ అనంతరం నిర్ణయం తీసుకోవాలని రఘునందన్ కోరారు.

## వినాయక ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం

**ముద్ర, హైదరాబాద్:** వినాయక ఉత్సవాలు, నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆధ్వర్యంలో నాగోల్‌లోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐపీఎస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. నిమజ్జన మార్గాల్లో విద్యుత్ తీగల సమస్యల పరిష్కారం, చెట్ల కొమ్మల తొలగింపు, మొబైల్ టాయిలెట్లు, క్రేన్లు, ప్రొఫెషనల్ స్విమ్మర్లు, లైటింగ్, పారిశుధ్యం, తాగునీరు, ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు వంటి అంశాలపై చర్చించారు. చెరువులు కలుషితం కాకుండా పర్యావరణహితంగా నిమజ్జనం నిర్వహించాలని రంగనాథ్ సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సుమతి అధికారులను ఆదేశించారు.

## యూత్ కాంగ్రెస్ వర్సెస్ బీజేవైఎం..

**పోటాపోటీ నిరసనతో నాంపల్లి హీట్..**
**బీజేపీ ఆఫీసు ముట్టడికి యూత్ కాంగ్రెస్ యత్నం..**
**పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత**
**కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్**



**ముద్ర, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ నేతలు తమ ఆందోళనలో భాగంగా ఒక్కసారిగా బీజేపీ ఆఫీసు ముట్టడికి యత్నించారు. నిరసనలో భాగంగా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బీజేపీ ఆఫీస్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఆపై బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం మొదలై, తోపులాట జరగడంతో అక్కడ కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కొందరు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

అయితే ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు. బీజేపీ స్టేట్ ఆఫీస్ వద్ద యూత్ కాంగ్రెస్ ఘటనపై రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేశారు.

బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు లేకపోవడంపై ఆరా తీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలన్నారు.

### మన ప్రాజెక్టులు ఎండుతుంటే

## ఏపీకి కృష్ణాజలాల తరలింపేంటి?

**ఏపీకి నీటి తరలింపుపై నిలదీత**
**తెలంగాణ ప్రాజెక్టులు ఎండబెడుతున్నారు**
**కృష్ణా నీటి హక్కులపై ప్రశ్నలు**
**రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఆగ్రహం**



**ముద్ర, హైదరాబాద్ :** కృష్ణాజలాల దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి మౌనంగా చోద్యం చూస్తూ ఉండటం.. తెలంగాణకు తీరని ద్రోహం చేయడమేనని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. నీళ్లు లేక తెలంగాణ ఆయకట్టు ఎండుతుంటే.. ఏపీ మాత్రం ఇక్కడి కృష్ణాజలాలను దోచుకుంటోందని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ అడ్డగోలుగా కృష్ణా జలాలను తరలిస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని, మన ప్రాజెక్టులు ఎండిపోతుంటే.. బేసిన్ దాటి ఏపీకి నీళ్ల తరలింపు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ తీరని ద్రోహం చేస్తోందన్నారు. ఇంత జరుగుతుంటే కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ ) ప్రేక్షకపాత్ర వహిస్తోందన్నారు.ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోందని హరీష్ రావు ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో భాగమైన బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టులు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోందన్నారు. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ.. ఇలా అన్నిరకాలుగా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? అని నిలదీశారు.రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందన్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన KRMB సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే దీనిపై స్పందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. KRMBపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ట్వీట్ లో పేర్కొన్నారు.

## నేను పిరికిదాన్ని కాదు

**బీఆర్ఎస్‌పై కవిత కన్నీటి ఫైర్**
**పుట్టింటి నుంచి పంపించారంటూ భావోద్వేగం**
**కొత్త రాజకీయ శక్తి అవసరమంటూ పిలుపు**
**పాంచజన్య సభలో బోరున విలపించిన కవిత**



**ముద్ర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడంపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద పెద్ద నాయకులే చెప్పారని, ఆ తర్వాత పార్టీలో నుంచే తనను బయటకు పంపారని, ఎందుకు ఇలా చేయాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజామాబాద్ లో నిర్వహించిన టీఆర్ఎస్ పాంచజన్య సభలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తీరును ఎండగట్టారు. సొంతగా పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి నిజామాబాద్ గడ్డకు వచ్చిన కవిత.. కన్నీటి పర్యంతమైనంత మాత్రాన తాను పిరికిదాన్ని కానన్నారు. ఎంతో బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీరన్నారు. దీంతో ఆ ప్రాంగణమంతా.. కవిత సీఎం.. సీఎం.. అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. కవిత బోరున విలపించడంతో.. అక్కడున్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. తెలంగాణలో ఇంకా చేసుకోవాల్సిన మంచిపనులెన్నో ఉన్నాయని, అందుకే పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపితే.. తన అత్త, మామలు ఒక్కమాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని, కన్నబిడ్డలా చూసుకున్నారన్నారు. ఆర్నెల్లు జైలుకెళ్లి వచ్చిన తనను ఆదరించాల్సిన పుట్టినిల్లు బయటకు పంపేసిందని మరోసారి కన్నీరు పెట్టుకున్నారు. ఏ తప్పూ చేయని తనను తీహార్ జైలుకు పంపినవారికి.. ఎన్నికల్లో గెలుపుతో సమాధానం చెప్తానన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కొత్త రాజకీయ శక్తి అవసరమన్నారు. కాళేశ్వరంతో నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీళ్లొచ్చాయా? అని నిలదీశారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన వారిని నిలదీసేందుకు, పోరాడేందుకు బీఆర్ఎస్ ఎందుకు వెనక్కి తగ్గుతుందని ప్రశ్నించారు. తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డను అని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ అభ్యర్థులను ఆదరించి.. విజయాన్ని అందించాలని కవిత కోరారు.రాష్ట్రంలో కొత్త నాయకత్వం రావలసిన అవసరం ఉందన్నారు కవిత. అందరికీ సామాజిక న్యాయం చేసేందుకు సంకల్పించానని, పదవుల కోసం కాకుండా ప్రజల కోసం, పాలనలో మార్పు కోసం తనకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు హామీల నుంచి తప్పించుకుని వెళ్తారని, లింబాద్రిగుట్టపై రుణమాఫీపై పెట్టిన ఒట్టును మరిచిపోయారన్నారు. ప్రతీ నియోజకవర్గానికి షాడో ఎమ్మెల్యేలను నియమించుకుని, కాంగ్రెస్ చేస్తున్న అవినీతినంతా బయటికి తీస్తామన్నారు. కొత్త వాళ్లతోనే కొత్త చరిత్ర రాద్దామని కవిత పిలుపునిచ్చారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
మంగళవారం 01.09.2026



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిననేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com



నేటి కాలంలో చాలామంది వ్యక్తిగత ఆరోగ్యం మీద దృష్టి పెడుతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా లావుగా ఉండడాన్ని ఏమాత్రం తట్టుకోలేకపోతున్నారు. ఊబకాయం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. గుండె జబ్బులు.. ఇతర వ్యాధులు ఊబకాయం వల్ల సోకుతున్నాయి. అందువల్ల చాలామంది తమ ఒంట్లో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సన్నగా నాజూకుగా ఉండడానికి తాపత్రయపడుతున్నారు.

# బరువు తగ్గడానికి..
# ఇలా చేయొద్దు

ఒకప్పుడు వ్యాయామశాలలకు తక్కువ మంది వచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిపోతుంది. ముఖ్యంగా మహిళల సంఖ్య అధికంగా ఉంటున్నది. అందువల్లే జిమ్ సెంటర్లు రద్దీగా ఉంటున్నాయి. కొంతమంది జిమ్ ల దాకా వెళ్లలేరు. అటువంటివారు తమ ఇండ్లలోనే ఉంటూ అదనపు బరువును తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవానికి బరువులు తగ్గించుకోవడం అనేది మంచిది. కాకపోతే దానిని నిపుణుల పర్యవేక్షణలో చేయాలి. అలాకాకుండా ఇష్టానుసారంగా మన శరీరం మీద ప్రయోగాలు చేసుకుంటూ వెళ్తే చివరికి దారుణమైన పరిణామాలను ఎదుర్కోవాలి.

చైనా దేశంలో 31 సంవత్సరాల ఒక మహిళ బరువు తగ్గడానికి ఏకంగా ప్రాణాల మీదకు తెచ్చుకుంది. హెనాన్ ప్రావిన్స్ ప్రాంతానికి చెందిన ఒక మహిళ 160 సెంటీమీటర్లు ఎత్తు ఉండేది. 70 కిలోల బరువు ఉండేది. అయితే కఠినమైన డైట్ వల్ల ఆమె కొద్ది వారాల్లోనే 20 కిలోల వరకు బరువు తగ్గింది. బరువు తగ్గడంతో ఆమె అయోమయంలో పడిపోయింది. జ్ఞాపకశక్తిని కోల్పోయింది. చివరికి నాలుగు అడుగులు వేసే శక్తిని కూడా కోల్పోయింది. కళ్ళను తిప్ప లేకపోయింది. ఇటువంటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఆసుపత్రిలో చేరింది. ఆహారం తీసుకోకుండా.. కేవలం ఆమె నీటిని మాత్రమే తాగింది. ఫలితంగా ఇలా పూర్తిగా నీరస పడిపోయింది. శరీరంలో లవణాల స్థాయి తగ్గిపోవడంతో ఆమెకు ఈ దుస్థితి దాపురించింది. అయితే బరువు తగ్గాలి అనుకునేవారు ఇటువంటి ప్రయోగాలు చేస్తే చివరికి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బరువు తగ్గాలి అనుకుంటే కసరత్తులు చేయాలి. అవి కూడా నిపుణుల పర్యవేక్షణలో చేయాలి. శరీరానికి కావలసిన పోషకాహారాన్ని తీసుకోవాలి. నూనె పదార్థాలు తగ్గించాలి. జంక్ ఫుడ్ జోలికి వెళ్లకూడదు. చక్కెర పదార్థాలను మితంగా తీసుకోవాలి. మధుమేహం వంటి రోగాలతో బాధపడేవారు వైద్యుల పర్యవేక్షణలోనే డైట్ పాటించాలి. అప్పుడే మన శరీరంలో బరువు తగ్గుతుంది. జీవనక్రియలు మెరుగ్గా సాగుతుంటాయి. అలాకాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుంది. చివరికి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఎదురవుతుంది.



# ఎడమచేతి వాటం..

ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఎడమచేతి వాటంతో ఉండటం సహజమే. కానీ సమాజంలో ఎక్కువ మంది కుడిచేతితో పనులు చేయడంతో.. లెఫ్ట్ హ్యాండర్స్ మాత్రం కాస్త ప్రత్యేకంగా కనిపిస్తారు. ఎడమచేతితో రాయడం, తినడం, వస్తువులు ఉపయోగించడం వంటి పనులు చేసే వారిని ప్రోత్సహిస్తూ వారి సహజ లక్షణాన్ని గౌరవించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఆగస్టు 13న అంతర్జాతీయ ఎడమచేతి వాటం దినోత్సవం నిర్వహిస్తారు.

**ఎందుకు ఈ రోజు ప్రత్యేకం?**

చిన్నపిల్లలు ఎడమచేతితో రాయడం లేదా వస్తువులు పట్టుకోవడం ప్రారంభించినప్పుడు.. కొందరు తల్లిదండ్రులు వారిని కుడిచేతితో చేయాలని బలవంతం చేస్తుంటారు. అయితే ఎడమచేతి వాటం అనేది ఒక సహజమైన లక్షణం. దాన్ని బలవంతంగా మార్చాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పిల్లల్లో సహజంగా ఏ చేతిని ఎక్కువగా ఉపయోగించే అలవాటు ఉంటే.. దానిని గౌరవిస్తూ ప్రోత్సహించడం మంచిదని సూచిస్తున్నారు.

**క్రియేటివిటీ ఎక్కువగా ఉంటుందా?**

లెఫ్ట్ హ్యాండర్స్ గురించి ఎన్నో ఆసక్తికరమైన పరిశోధనలు జరిగాయి. కొంతమంది ఎడమచేతి వాటం వ్యక్తుల్లో సృజనాత్మక ఆలోచనలు, కళలు, సంగీతం వంటి రంగాలపై ఆసక్తి ఎక్కువగా కనిపించవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ప్రతి లెఫ్ట్ హ్యాండర్ తప్పనిసరిగా ఇతరుల కంటే ఎక్కువ క్రియేటివ్ లేదా తెలివైనవాడే అని చెప్పడానికి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు. వ్యక్తి ప్రతిభకు చేతివాటం ఒక్కటే కారణం కాదు.

**ప్రముఖ లెఫ్ట్ హ్యాండర్స్ ఎవరో తెలుసా?**

ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో రాణించిన ప్రముఖులు ఎడమచేతి వాటం కలిగిన వారిగా గుర్తింపు పొందారు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్‌లో ఎడమచేతి వాటంతో కనిపించకపోయినా ప్రముఖ లెఫ్ట్ హ్యాండర్స్ జాబితాలో ఆయన పేరు తరచూ ప్రస్తావనకు వస్తుంది అనే అపోహలు ఉన్నాయి. వాస్తవానికి సచిన్ కుడిచేతి వాటం బ్యాటర్. మరోవైపు బిల్ గేట్స్, రతన్ టాటా వంటి ప్రముఖుల ఎడమ చేతివాటం కూడా వారిని పతాక స్థాయిలో నిలబెట్టిందని అంటుంటారు.

# బాస్, ఉద్యోగి మధ్య
# రిలేషన్

ఒక ఉద్యోగి తన జీవితంలో ఇంట్లో కంటే కార్యాలయంలోనే ఎక్కువ సమయం గడుపుతాడు. ఇలాంటి అప్పుడు కార్యాలయ వాతావరణం అనుకూలంగా ఉండే విధంగా చూసుకోవాలి. చాలామంది ఎంత కష్టపడినా కూడా అక్కడి తోటి ఉద్యోగులు లేదా బాస్ పనితీరు బాగా లేకపోతే నరకంలా కనిపిస్తుంది. అలాగని సీరియస్‌నెస్ లేకపోతే చేసే వర్క్ లో గ్రోత్ కనిపించదు. ఇలాంటప్పుడు బాస్, ఉద్యోగి మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ ఉండాలి? ఒకరికొకరు ఎలాంటి సహాయం చేసుకోవాలి?

ఒక సంస్థ లేదా కంపెనీకి ఉద్యోగి ఎంత ముఖ్యమో.. మేనేజర్ లేదా లీడర్ కూడా అంతే పని తీరును కనబరుస్తారు. అయితే ఒక ఉద్యోగి సరైన విధంగా పనిచేస్తున్నాడంటే అందుకు కారణం మేనేజర్ వ్యూహమే అని అంటుంటారు. ఒక ఉద్యోగి క్రమశిక్షణ లేకపోతే కూడా ఇతడిని బాధ్యుడిని చేస్తారని. ఒకరు ఆదేశిస్తే మరొకరు సక్రమంగా విధులు నిర్వహించడం.. ఇలా ఇద్దరి మధ్య సరైన వాతావరణం ఉంటేనే ఆ కంపెనీ లేదా సంస్థ అభివృద్ధి చెందుతుంది. అయితే ఇక్కడ ముందుగా ఉద్యోగి క్రమశిక్షణను అలవర్చుకోవాలి. తనకు అప్పగించిన బాధ్యతను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేసేందుకు ప్రయత్నించాలి. ఇలాంటి సమయంలో కొన్ని తప్పులు చేయవచ్చు.. అలాగే ఒక్కోసారి కష్టపడిన తర్వాత కూడా ప్రశంసలు అందకపోవచ్చు.. అంతేకాకుండా ఒక పనిని సరైన సమయంలో పూర్తి చేయడం లేదా నమ్మకంగా ఉండడం వంటివి ఉద్యోగికి ఉండాల్సిన లక్షణాలు. ఒక ఉద్యోగి పనితీరును గమనిస్తూ.. ఆ పనితీరును మెరుగుపరిచే బాధ్యత బాస్ పై ఆధారపడి ఉంటుంది. ఇలాంటి అప్పుడు బాస్ ఒకవైపు ప్రొఫెషనల్ సంబంధాన్ని కలిగి ఉండడం చాలా అవసరం. ఎందుకంటే బాస్ చెప్పే విషయాలను ఉద్యోగి అర్థం చేసుకునే విధంగా ఉండాలి. అంతేకాకుండా బాస్‌ను గౌరవించే విధంగా ప్రవర్తించాలి. ఒక విషయాన్ని వివరించడానికి ఉద్యోగికి అర్థమయ్యే భాషను ఎంచుకోవాలి. ముఖ్యంగా వారితో కో-ఆపరేటివ్ సంబంధాన్ని కలిగి ఉండాలి.

కొన్నిసార్లు ఉద్యోగిపై బాస్ కోపానికి దిగవచ్చు. కానీ ఆ తర్వాత తాను వర్క్ కోసమే కోపానికి దిగవలసి వచ్చిందని వివరించాలి. పర్సనల్ విషయంలో తలదూర్చకుండా.. వ్యక్తిగత దూషణలు చేయకుండా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఉద్యోగి కొన్నాళ్ల పాటు భరించి ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయే అవకాశం ఉంటుంది. ఇదే సమయంలో ఉద్యోగులు సైతం బాస్ కు అనుగుణంగా పనిచేయాలి. చాలా సంస్థల్లో తోటి వారి ఎదుగుదలను ఓర్వలేక అనవసరపు ఆరోపణలు, అలజడులు సృష్టిస్తుంటారు. ఇలాంటి వారిని గమనించి.. తప్పొప్పులను గుర్తించి.. వారికోసం కాకుండా సంస్థ మనుగడ, అభివృద్ధికి బాస్ చెప్పిన విషయాలను సక్రమంగా పాటిస్తూ ఉండాలి.

ఈ విధంగా ఒకరికొకరు స్వచ్ఛమైన వాతావరణాన్ని కలిగి ఉంటూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి. బాస్, ఉద్యోగి మధ్య స్నేహపూర్వకమైన వాతావరణ ఉంటూనే.. విధుల విషయంలో మాత్రం లైన్ దాటకుండా ఉండడం వల్ల సక్రమమైన వాతావరణం ఉంటుంది.





# మారుతున్న బంధాలు

కాలం మారుతున్న కొద్ది పరిస్థితులు మారుతున్నాయి.. ఇదే సమయంలో మనుషుల మనసులు కూడా కొత్తగా కనిపిస్తున్నాయి. గత దశాబ్దం నుంచి ఇప్పటి వరకు కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలు, సంబంధాలు ఎన్నో మారిపోయాయి. ఒకరినొకరు కలుసుకోవడం అటు నుంచి.. కనీసం చూసుకోవడం కూడా కరువైపోయింది. ఒకప్పుడు ఒకరి ఇళ్లల్లో మరొకరు నెలలపాటు నివాసం ఉండాల్సిన పరిస్థితి ఉంటే.. ప్రస్తుత కాలంలో పెద్ద శుభకార్యం జరిగిన కూడా ఇలా వచ్చి అలా వెళ్తున్నారు.. అయితే అప్పుడు ఏ విధంగా ఉండేదో ఇప్పుడు చూద్దాం..

ఒకప్పుడు మనుషుల మధ్య కమ్యూనికేషన్స్ తక్కువగా ఉండేది. దీంతో ఒకరినొకరు కలుసుకోవడానికి కష్టంగా మారేది. అయితే ఏదైనా శుభకార్యం లేదా కార్యక్రమం నిర్వహించిన సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు అంతా ఒక్క చోట చేరేవారు. ఇలా కలుసుకునేందుకే కొందరు ప్రత్యేకంగా పండుగలు నిర్వహించుకునేవారు. రోజుల తరబడి వారాల తరబడి ఒకరినొకరు చూసుకోకుండా.. కలుసుకోకుండా ఉండడంతో ఒకేసారి ఇలాంటి కార్యక్రమాల్లో కలుసుకోవడం వల్ల వారి మధ్య అనుబంధాలు మరింతగా బలపడేవి. అంతేకాకుండా చాలా రోజుల తర్వాత ఒకరినొకరు చూసుకున్న తర్వాత వారి మధ్య భావోద్వేగాలు కనిపించేవి. ఒకప్పుడు వివాహ కార్యక్రమం కనీసం ఐదు నుంచి పది రోజులపాటు జరిగేది. దీంతో కనీసం 10 రోజులపాటు కుటుంబ సభ్యులు అంతా ఒకే ఇంట్లో గడిపేవారు. అలా వారి ఇంట్లో సందడిగా మారేది. అలాగే కొందరు తమ బంధువుల ఇళ్లలో నెలల తరబడి నివాసం ఉండేవారు. సొంత వాళ్లు కాకపోయినా మనుషుల మధ్య ప్రేమలు ఉండడంతో వారితో అనుబంధాన్ని పెంచుకునేవారు.

కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతిరోజు కుటుంబ సభ్యులు ఫోన్ కాల్స్ లేదా వీడియో కాల్స్ ద్వారా కలుసుకుంటూ ఉన్నారు. దీంతో వారి మధ్య దూరం పెరుగుతోంది. ఏదైనా కార్యక్రమం జరిగినప్పుడు ఒకరి ఇంటికి మరొకరు వెళ్లడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. సొంత సోదరుడు లేదా అక్కాచెల్లెళ్లు కలుసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. అంతేకాకుండా మనుషుల మధ్య ద్వేషాలు పెరగడంతో తల్లిదండ్రులు, కుమారులు, కూతుర్ల మధ్య కూడా దూరం పెరిగిపోతుంది. ఫలితంగా ఎవరికి వారు కలిసి ఉంటున్నారు.

ఒకప్పుడు ఒక ఫ్యామిలీ అంతా కలిసి ఉండేది. కానీ ఇప్పుడు చిన్న కుటుంబాలుగా విడిపోయి ఎవరికి వారు ఉండటమే కాకుండా ఒక కుటుంబానికి మరో కుటుంబానికి మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా ఎవరైనా చుట్టాలు ఇంటికి వస్తే ఒకప్పుడు వారికి అనేక విధాలుగా సేవలు చేసేవారు. వారితో ప్రేమగా ఉండేవారు. కానీ ఇప్పుడు మాత్రం వారు ఎప్పుడూ బయటకు వెళ్తారా..? అని ఎదురుచూస్తున్నారు. అంతే కాకుండా ఎందుకు వచ్చారు? అన్న ధోరణితో ప్రవర్తిస్తున్నారు.



ఈ విధంగా ప్రస్తుత కాలంలో చాలామంది మధ్య అనుబంధాలు, ప్రేమలు మాయమైపోయాయి. ఒకరి కంటే మరొకరిపై ద్వేషం పెంచుకొని ఎవరికి వారే ఉంటూ.. కలుసుకోవడం లేదు. ఫలితంగా నేటి తరానికి బంధాలు, బంధుత్వాల విలువలు తెలియడం లేదు.

# రాత్రి ఇవి వద్దు

మానవ శరీర ఆరోగ్యానికి తీసుకునే పదార్థాల్లో క్రమ పద్ధతిగా ఉండాలని కొందరు వైద్యులు సూచిస్తున్నారు. మన శరీరంలో 60 శాతానికి పైగా నీరు వండే అవకాశం ఉంటుంది. ఇది తాగితే డిహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. అలాగని మోతాదుకు మించి నీరు తాగితే కూడా ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. అయితే ఇటీవల రాత్రి సమయంలో కొందరు నీటిని తీసుకోవాలని సూచిస్తుండగా.. మరికొందరు ఎక్కువ నీరు తాగితే నిద్ర భంగం కలుగుతుందని అంటున్నారు. దీంతో చాలామంది అయోమయానికి గురవుతూ.. అసలు రాత్రి సమయంలో నీరు తాగవద్దా? లేదా? అని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. దీనిపై వైద్యులు ఏమంటున్నారంటే?

శరీర ఆరోగ్యానికి తగినంత నీరు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా రాత్రి సమయంలో నీటి కొరత లేకుండా చూసుకోవాలి. నేటి కాలంలో చాలా మంది ఈ సమయంలో రకరకాల ఆహార పదార్థాలు, లిక్కర్ వాటివి తీసుకుంటూ ఉంటున్నారు. అయితే వీటి ద్వారా నీటిని తీసుకోవడం తగ్గిపోతుంది. ఫలితంగా శరీరం డిహైడ్రేషన్కు గురవుతుంది. ముఖ్యంగా కూల్ డ్రింక్స్ వంటివి తీసుకోవడం వల్ల శరీరంలో అధిక నీరు వెళ్లి పదేపదే మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది.

వాస్తవానికి రాత్రి సమయంలో కిడ్నీల ఆరోగ్యానికి నీటిని తీసుకోవాలి. కానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రమ పద్ధతిలో నీటిని తీసుకుంటూ ఉండాలి. రాత్రి సమయంలో మాత్రం తక్కువ మోతాదులో గడువు ఏర్పాటు చేసుకుంటూ నీటిని తీసుకుంటూ ఉండాలి. ఎక్కువ మోతాదులో నీరుని తీసుకోవడం వల్ల నిద్ర భంగం కలిగి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా నీటిని తీసుకున్న తర్వాతే నిద్రపోయే ప్రయత్నం చేయాలి. శరీరంలో తగినంత నీరు ఉంటేనే డిహైడ్రేషన్ కాకుండా ఉంటుంది.

అయితే రాత్రి సమయంలో నీటికి బదులు కూల్ డ్రింక్ లేదా కెఫిన్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటిని తీసుకోవడం వల్ల నీరు తీసుకునే అవసరం తగ్గుతుంది. ఫలితంగా పదేపదే మూత్రం వచ్చే అవకాశం ఉంటుంది. నీటి కంటే ఎక్కువగా ఇవి షుగర్ కంటెంట్ ను కలిగి ఉండడం వల్ల.. రాత్రి సమయంలో ఎక్కువగా శారీరక శ్రమ లేకపోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఇవి కిడ్నీలపై ప్రభావం పడి వాడే అవకాశం ఉంటుందని అంటున్నారు. వీటికి బదులు స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలని అంటున్నారు.

అలాగే వాటర్ కంటెంట్ ఉన్న పుచ్చకాయ, దోసకాయ వంటి ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కూడా నీటిని తక్కువ తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చు. అందువల్ల నీటి విషయంలో క్రమ పద్ధతిని పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



**ప్రాణాయామం :**
రోజును ఉత్సాహంగా ప్రారంభించండి. ఉదయం రొటీన్‌లో ప్రాణాయామాన్ని చేర్చుకోవడం వల్ల రోజును మరింత క్రమబద్ధంగా, ప్రశాంతంగా ప్రారంభించే అలవాటు ఏర్పడవచ్చు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**ముద్ర ప్రతినిధి, తాండూరు:** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యనీ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలోని కందనెల్లి జి పి ఆర్ గార్డెన్స్‌లో పెద్దేముల్ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన గుర్తింపు పత్రంగా ఉప యోగపడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు రేషన్ కార్డు పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు. డిజిటల్ విధానంతో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సులభతరంగా మారుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకు రావాలని లబ్దిదారులకు భరోసా ఇచ్చారు. పెద్దేముల్ మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో పనిచే యాలని ఆయన సూచించారు. ప్రజల అవ సరాలను గుర్తించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారా సింగ్, పెద్దేముల్ మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల లక్ష్యాలను నిర్ణయించే దశ ఇంటర్మీడియట్

ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల కాల వ్యవధిలో ప్రతి విద్యార్థి స్వతహాగా తన లక్ష్యాలను నిర్దేశించుకుంటాడని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల' వెల్కమ్ పార్టీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఇంటర్మీడియట్ చదువు మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకునే దశ అని ఈ దశలో తీసుకునే నిర్ణయాలు, నిర్దేశిం చుకున్న లక్ష్యాలు మీ భవిష్యత్తును నిర్ణయి స్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జీవితంలో విజయం సాధించడానికి డబ్బు కంటే లక్ష్యం ముఖ్యం, పరిస్థితుల కంటే పట్టుదల ముఖ్యం, అదృష్టం కంటే కష్టం ముఖ్యం పేదరికం మీ భవిష్యత్తును నిర్ణయించదు . మీ పరిస్థితులు మీ గమ్యాన్ని నిర్ణయించావు మంచి విద్యతో అన్ని సమస్యలు పరిష్కరిం చబడతాయని ఆయన పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే, సమయాన్ని వృధా చేయొద్దు. రీల్స్ చూస్తూ సమయం గడపడం కాకుండా మీ జీవితాన్ని రియల్ గా మార్చుకోవాలన్నారు సమయ పాలనను ఎవరైతే అద్భుతంగా ఉపయో గించుకుం టారో వారే అనుకున్న లక్ష్యాలను సాధిం చగలరని, విద్యార్థులకు సూచించారు. మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్న తల్లితండ్రుల త్యాగాలను, పెద్దలను చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎన్నటికీ మర్చి పోవద్దు అని, జ్ఞానాన్ని అభ్యా సించడానికి కళాశాలకు వచ్చాం కాబట్టి మీ ప్రధాన ధ్యాస, లక్ష్యం చదువుపైనే ఉండాలి అనవ సరమైన విషయాల వైపు దృష్టి మళ్లించ కుండా ఉన్నత లక్ష్యాల వైపు మీ భవిష్యత్తు ను నిర్ణయించుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ, వైస్ చైర్ పర్సన్ అబ్దుల్ రజాక్, పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, పార్టీ కౌన్సిలర్లు బంటు వేణు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

### బీసీ సంఘాల డిమాండ్..
### బాధ్యత నాదే: వి.హనుమంతరావు

**ముద్ర, హైదరాబాద్:** సైదాబాద్‌లో నూతనంగా నిర్మించిన స్టీల్ బ్రిడ్జికి స్వాతంత్ర సమరయోధురాలు, తొలి మహిళా పార్లమెంటేరియన్ సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గన్‌పార్క్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అగ్రకుల నేతల పేర్లనే ప్రభుత్వ కట్టడాలకు పెడుతున్నారని, బీసీ నేతలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. సంగం లక్ష్మీబాయి పేరును స్టీల్ బ్రిడ్జికి పెట్టించే బాధ్యత వి.హనుమంతరావు తీసుకోవాలని కోరారు.సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ఇందిరాగాంధీ కంటే ముందే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన తొలి మహిళా ప్రజాప్రతినిధి సంగం లక్ష్మీబాయి అని అన్నారు. ఆమె పేరుతో పాటు విగ్రహాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వి.హనుమంతరావు మాట్లాడుతూ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశానని తెలిపారు. హైదరాబాద్ ప్రజాప్రతినిధులతో కలిసి సీఎంను కలిసి ఈ విషయాన్ని వివరిస్తానన్నారు. సంగం లక్ష్మీబాయి పేరు పెట్టించే బాధ్యత తనదేనని, బీసీ సంఘాలు ఆందోళనలు చేపట్టకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.



# అసంపూర్తి నాలా పనులను తక్షణమే పూర్తి చేయాలి

### వన్ డే-వన్ వార్డ్ కార్యక్రమంలో సిబ్బందికి ఆదేశాలు



**ముద్ర, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ, శ్రీరామ్ డివిజన్ లతో పాటు ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలల్లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవ లసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలెంపాటి, డీసీ సేవా ఇస్లావత్, మరియు పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పీయేసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా మసీదు బండ, శ్రీరామ్ నగర్ వార్డు ల పరిధిలోని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్ట వలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ మరియు అరెకెపూడి గాంధీ దృష్టికి తెచ్చారు.మసీదు బండ మరియు శ్రీరామ్ నగర్ డివిజన్ల పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామనీ , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన ,ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని గాంధీ తెలియ చేసారు.మసీదు బండ మరియు శ్రీరామ్ నగర్ డివిజన్ల పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనతో చర్చించారు., పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్ర జలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని చైర్మన్ గాంధీ కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లా దకరమైన వాతావరణం కల్పించాలన చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, మసీదు బండ, శ్రీరామ్ నగర్ వార్ ల ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామనీ, శేరిలింగంపల్లి నియో జకవర్గ అభివృద్ధికి శాయ శేక్తుల కృషి చేస్తానని చైర్మన్ గాంధీ గారు తెలియ చేసారు.ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచే యాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం ,మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంను అందించాలని చైర్మన్ గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు ,కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన సత్కారం

**ముద్ర, మోత్కూరు:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుజులాపురం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గట్టు వెంకటేశ్వర్ రావు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమమం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ,మోత్కూరు ఇన్చార్జి ఎంఈఓ టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఐదవ వార్డ్ కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగంలో పదవి విరమణ అనేది సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుజిలాపురం ఏఏపిసి చైర్మన్ సి హెచ్ విజయలక్ష్మి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పీ వెంకటేశం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి లక్ష్మి నర్సింహారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భాస్కరాచారి,



బుజిలాపురం మాజీ సర్పంచి అంజయ్య, పి ఆర్టియు మాసపత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య, పిఆర్టియు మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమేష్, జెడ్పీహెచ్ఎస్ బుజిలాపురం ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెస్ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్‌కు సన్మానం



**ముద్ర, హైదరాబాద్ :** ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో ఇటీవల నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో రజత, కాంస్య పతకాలు సాధించి తెలంగాణకు, దేశానికి గర్వకారణంగా నిలిచిన అంతర్జాతీయ చెస్ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఘనంగా సన్మానించారు.యూరప్‌లో జరిగిన పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి స్వదేశానికి తిరిగి వచ్చిన రాజా రిత్విక్ సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి, ఐఎఫ్ఎస్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రాజా రిత్విక్ వరుస విజయాలు తెలంగాణ యువతలో ఉన్న అపార క్రీడా ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తూ ప్రపంచ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తూనే అంతర్జాతీయ చెస్ రంగంలో విశిష్ట విజయాలు సాధించడం రాజా రిత్విక్ క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనమన్నారు. కోచ్ శ్రీ ఎన్. రామరాజు, ఉక్రెయిన్‌కు చెందిన సూపర్ గ్రాండ్‌మాస్టర్ అలెగ్జాండర్ గోలోష్చపోవ్ మార్గదర్శకత్వంలో ఆయన సాధిస్తున్న విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన మెన్యూరెస్ ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో రాజా రిత్విక్ 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి అపరాజితుడిగా నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం స్పెయిన్‌లో నిర్వహించిన పోంటెవెడ్రా ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కూడా 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా రాజా రిత్విక్ మాట్లాడుతూ, తనకు నిరంతరం ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరిన్ని విజయాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.తెలంగాణ క్రీడా రంగ ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికలపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న రాజా రిత్విక్‌కు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుక్కుగూడలో నర్సు హత్యాచారంపై పారదర్శక దర్యాప్తు చేయాలి

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్

**ముద్ర, హైదరాబాద్:** తుక్కుగూడలో నర్సుపై అత్యాచారం, హత్య ఘటనపై ప్రభుత్వం, పోలీసుల తీరుపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు.తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన అత్యంత పాశవికమన్నారు. సీసీటీవీ ఆధారాలతో నిందితుడిని గుర్తించినప్పటికీ కేసు నమోదు, అరెస్టుపై పోలీసులు ఆలస్యం చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు.కేసును తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తే కోల్‌కతా ఆర్జీ కర్ ఘటన తరహాలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఘటనపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా దర్యాప్తు జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం కలగని పరిస్థితి ఉంటే కేసును సీబీఐకి అప్పగించాలని కోరారు.

## పేదల సొంతింటి కల సాకారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్దిదారులకు అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సిద్ధమైన 120 ఇళ్లను లబ్ధిదారులకు అందించారు. సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరు చేయగా, 1,600 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మరో 2,000 ఇళ్లను కొత్తగా కేటాయిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ ఎడ్ల వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం ఎండీ సమి, లబ్దిదారులు దొంకేన సత్యనారాయణ, పిన్నం వెంకటేష్, నకిరేకంటి సుధాకర్, పిన్నం అఖిల, అన్నెపు గాయత్రి, ఏరుకల లక్ష్మీ లున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
మంగళవారం 1.09.2026
www.mudranews.in | @mudranews



## ప్రాణాయామం : సామర్థ్యాన్ని బట్టి చేయండి

ప్రాణాయామంలో శ్వాసను నియంత్రిం చేటప్పుడు శారీరక సామర్థ్యాన్ని తప్పని సరిగా పరిగణనలోకి తీసుకోవాలి. సరైన పద్ధతిలోనే సాధన చేయడం ముఖ్యం.



## కొత్తపల్లిలో సాయిని మల్లేశంకు ఘన స్వాగతం.. సన్మానం



**ముద్ర, కరీంనగర్ :** బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం సోమ వారం రోజున హైదరాబాద్ కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం .. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ,కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్–2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్, మార్క శ్రీకాంత్, జెల్ల విజయ్, నోముల మల్లేష్, దుంబాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసనలు

**ముద్ర, కరీంనగర్:** కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు.సెప్టెంబర్ 1న ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్‌షీట్, 2న ఆరు గ్యారంటీలపై నిరసన, 3న రైతులు–వ్యవసాయం–నీటిపారుదల అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న సంక్షేమ పథకాలు, 5న విద్యార్థులు–యువత సమస్యలు, 6న నియోజకవర్గాల వారీగా ర్యాలీలు, 7న కాంగ్రెస్ 420 హామీలపై ప్రజా చర్చలు, 8న జిల్లా కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామకృష్ణారావు పిలుపునిచ్చారు. హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**ముద్ర, హైదరాబాద్:** ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026ను ప్రతిష్టాత్మకం గా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం ప్రజాభవన్‌లో సమ్మిట్ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఐటీ–పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎస్ సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరగనున్న సమ్మిట్ కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్, ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, మీడియా, ఎంఓయూ తదితర కమిటీలను ఏర్పాటు చేసి సీనియర్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. అక్టోబర్‌లో ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా పరిచయం చేసేలా సమ్మిట్‌ను విజయవంతం చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫ్యూచర్ సిటి సిఎండి శశాంక, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌లో 7,340 ఫ్లాట్ల కేటాయింపు




**ముద్ర, హైదరాబాద్ :** ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌లో 7,340 ఫ్లాట్ల కేటాయింపు పూర్తయింది. 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆగస్టు 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు పారదర్శకంగా లాటరీ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 7,340 ఫ్లాట్ల కోసం మొత్తం 60,720 దరఖాస్తులు వచ్చాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140, మిగిలిన 15 నియోజకవర్గాల్లో 480 చొప్పున ఫ్లాట్లు కేటాయించారు. ఓఆర్ఆర్ పరిధిలోని మరో నాలుగు నియోజకవర్గాల్లో ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. మిగిలిన నియోజకవర్గాలకు త్వరలో నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. లాటరీలో ఎంపికైన వారి వివరాలను tghb.telangana.gov.inలో అందుబాటులో ఉంచి, అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం వెల్లడించారు. లబ్ధిదారుల వివరాలపై క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విశాఖలో ఏఐజీ హాస్పిటల్స్‌కు శంకుస్థాపన

**ముద్ర, విశాఖపట్నం:** విశాఖపట్నం ఎండాడలో ఏఐజీ హాస్పిటల్స్ నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.రూ.2 వేల కోట్ల పెట్టుబడితో ఐదేళ్లలో ఆసుపత్రిని దశలవారీగా నిర్మించనున్నారు. పూర్తిస్థాయిలో వెయ్యి పడకల సామర్థ్యంతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. తొలి దశలో 650 పడకల ఆసుపత్రిని 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆసుపత్రిలో 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీభరత్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు, ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

**అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**
**కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా**
**రూ.630 కోట్ల యూసీఎఫ్ నిధులతో మోడల్ రోడ్లు**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి 45వ డివిజన్ లో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలోనూ నూతనంగా రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నందున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మోడల్ రోడ్లు, స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, వాటర్ డ్రెయిన్స్ నిర్మాణం వంటి వాటితోతోపాటు అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని 45వ డివిజన్ మంకమ్మతోట ఎమ్మెల్సీ గోపాల్ రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిసనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

కరీంనగర్ కార్పొరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నా. అందులో భాగంగా కేంద్రం నుండి రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు తీసుకొచ్చినం. ఇవిగాకుండా మరో రూ.30 కోట్లు వచ్చే అవకాశముంది. దీంతోపాటు కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్చించి రూ.840 కోట్లు నిధులు తీసుకొచ్చినం. ఆయా నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలను మార్చబోతున్నాం. రూ.630 కోట్లతో కరీంనగర్ లో 40 పీట్లు అంతకంటే ఎక్కువ మోడల్ రోడ్లను 50 కి.మీల మేరకు నిర్మించబోతున్నం. దీంతోపాటు జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తాం. కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద స్కై వాక్ (హైదరాబాద్ ఉప్పల్ తరహాలో) ను నిర్మిస్తాం. నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని కూడా సుందరంగా అభివృద్ధి చేస్తాం. దీంతోపాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కూడా కొనుగోలు చేసి నగరంలో కాలుష్య రహిత రవాణా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నాం.

నగరంలో చిన్నపాటి వర్షానికే అక్కడక్కడా రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున ఆ సమస్య పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో వర్షపు నీటిని తరలించేందుకు మొత్తం 80 కిలోమీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలను నిర్మించి అభివృద్ధి చేసేందుకు రూపొందించేందుకు ప్రతిపాదనలను రూపొందించాం. కరీంనగర్ లో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ అంశం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రతిపాదనలు రూపొందించినం. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను సేకరించి ప్రాసెసింగ్ కేంద్రంలో వేరు చేసి, రీసైకిల్ చేసి శాస్త్రీయంగా పారవేయడం కోసం "ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టు – బదిలీ కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్" ను ఏర్పాటు చేయబోతున్నాం. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని కరీంనగర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తు మని బండి సంజయ్ తెలిపారు.

## రైల్వే ప్రాజెక్టులపై సీఎస్ సమీక్ష

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమీక్ష నిర్వహిం చారు. సోమవారం సచివాలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవా స్తవ, ఉన్నతాధికారులతో సమావేశ మైన ఆయన పెండింగ్ సమస్యలను త్వరగా పరి ష్కరించి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో రూ.50,870 కోట్ల అంచనా వ్యయంతో 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి 2,023 కిలోమీటర్ల విస్తరణకు డీపీఆర్‌లు రైల్వే బోర్డుకు సమర్పించినట్లు అధికారులు సీఎస్ కు వివరించారు. భూసేకరణ, అనుమ తులు, రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, డబ్లింగ్ పనులు తదితర అంశాలపై స మావేశంలో చర్చించారు. ఫ్యూచర్ సిటీ, ORR, RRR పరిధిలో రైల్వే కనెక్టివిటీ అభి వృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఎం ఎంటీఎస్ విస్తరణతో పాటు టెర్మినల్స్, భవిష్యత్ రైల్వే మార్గాలు, బుల్లెట్ ట్రైన్‌కు అవసరమైన భూసేకరణపై సమగ్ర డీపీ ఆర్‌లు రూపొందించాలని సూచించారు.

## రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన




**ముద్ర న్యూస్ ,పెద్దపల్లి:** పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే దిశగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని డంపింగ్ యార్డ్ వద్ద రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ షెడ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారిని ప్రోత్సహించడంతో పాటు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రాఘవాపూర్ డంపింగ్ యార్డ్ వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (SFC) నిధులతో రూ.50 లక్షల వ్యయంతో డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు సూచించారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పట్టణ అభివృద్ధిపై అధికారులకు, కౌన్సిలర్లకు పలు సూచనలు చేశారు. కౌన్సిలర్లు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి సారిం చాలని, ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతా యుతంగా పనిచేయాలని అన్నారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకున్నామని, త్వరలో రెండో విడతలో మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. అర్హులైన ఆర్పీలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.పెద్దపల్లి పట్టణంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని విజయరమణ రావు తెలిపారు. పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుంచి మసీద్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, దసరా నాటికి పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ముద్ర, హైదరాబాద్:** దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. సంక్షేమ వసతి గృహాల్లో వారికి నాణ్యమైన ఆహారం, సురక్షితమైన మంచినీరు, మెరుగైన వసతి, విద్యా సౌకర్యాలు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగ పిల్లలు, విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రత, పోషకాహారం విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు ఆత్మగౌరవంతో, గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు.

# అల్ఫోర్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభం







**ముద్ర, కరీంనగర్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)తో పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని ఆద్యా క్యాంపస్‌లో అల్ఫోర్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏఐ ద్వారా వివిధ రకాల పనులను తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పనుల్లో తప్పులను తగ్గించడంతో పాటు అవసరమైన సమాచారాన్ని వేగంగా సేకరించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందని చెప్పారు.

విద్యార్థులు AIని సరైన పద్ధతిలో వినియో గించుకుని తమ ప్రతిభను మరింతగా పెంపొందించు కోవాలని సూచించారు.కళాశాలలో నిర్వహించే వివిధ పరీక్షలకు సంబంధించిన విశ్లేషణను కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు AI కీలకమైన సమాచారాన్ని అందించడంలో ఉపయోగపడు తుందన్నారు. ముఖ్యంగా ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలోని విద్యా సంస్థల్లో అల్ఫోర్స్ తొలిసారిగా ఆర్టిఫి షియల్ ఇంటె లిజెన్స్‌ను ప్రవేశపెట్టడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తులో AIను ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా, సరైన విధానంలో వినియోగించుకుని దేశ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సాఫ్ట్‌వేర్ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
మంగళవారం 01.09.2026
www.mudranews.in | @mudranews



**ప్రాణాయామం :**

ఏకాగ్రతను పెంచుకోం డిశ్వాసపై దృష్టి పెట్టే సాధన ఏకాగ్రతను మెరుగుపరచుకోవడానికి సహాయపడవచ్చు. విద్యార్థులు, ఉద్యోగులకు ఇది ఉపయోగకరంగా ఉండొచ్చు.



# ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### మంత్రి తుమ్మల



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 31 :** సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. ప్రకాశ్ నగర్‌లోని కాటన్ మార్కెట్ నుండి ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, పదవులను ఆశించకుండా ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొంటూ, ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి అభివృద్ధి రూపంలో రుణం తీర్చుకుంటానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని, భవిష్యత్తు 100 సంవత్సరాల అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. పట్టణంలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారని, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో దౌర్జన్యాలు, కబ్జాలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలని, అమాయకులు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గౌడ సంక్షేమ భవన్ నిర్మాణానికి భూమి పూజ**

రఘునాథపాలెం సబ్ స్టేషన్ ఎదురుగా ఖమ్మం గౌడ సంఘానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గౌడ సంక్షేమ భవన్ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, హస్తకళల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, వేర్హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా ఛైర్మన్ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్ బాబా, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు గౌడ్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, ప్రధాన కార్యదర్శులు బొలగాని శ్రీనివాసరావు గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, బిచ్చల తిరుమలరావు గౌడ్, బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, రడం సురేష్ గౌడ్, సంపేట ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 31 :** ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల్లో నెలకొన్న మౌలిక వసతుల లేమిని అధిగమించి, ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సమస్యలపై క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస బెంచీలు, మరుగుదొడ్లు లేవనీ, హాస్టళ్లలో వసతులు అధ్వానంగా ఉన్నాయని వెల్లడైందని పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది, మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ఆస్పత్రికి నిత్యం వేలాదిమంది రోగులు వస్తున్నారని, వెంటనే దీనిని వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా ప్రాధాన్యతా క్రమంలో మార్చాలని కోరారు. ఆస్పత్రిలో గుండెజబ్బుల నిపుణులు లేకపోవడం, క్యాన్సర్ నిర్ధారణ పరికరాలు, చికిత్స సౌకర్యాలు లేకపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాకు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ సామాన్యులకు ఉచిత విద్య, వైద్యం అందకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యా, వైద్య రంగానికి నిధులు కేటాయించి, ఖాళీలను భర్తీ చేయాలని, లేనిపక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, యర్రా శ్రీనివాసరావు, పలువురు జిల్లా నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 31:** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు, హోంగార్డులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు.కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన 9 మందికి పూలమాలలు, శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం పాటు వివిధ విభాగాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి శాఖకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. విధి నిర్వహణలో సహకరించిన వారి కుటుంబ సభ్యులను అభినందించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఆర్ఐలు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు హేమనాథ్, హోంగార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షుడు ఇ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో వీధి దీపాలు ఏర్పాటు



**ముద్ర, మోత్కూరు:** బోనాలు, వినాయక చవితి పండుగల సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు సాయినగర్ కాలనీలో కౌన్సిలర్ మెంట రమణ నగేష్ స్వయంగా పర్యటించి కాలనీవాసులను కలిసి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి లైట్లు ఏర్పాటు చేయించారు. వినాయక మండపం వద్ద అదనంగా మరో లైట్‌ను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, షేక్ గౌస్, అన్నెపు భరతమ్మ, షేక్ జుబేదా, కొంతం లక్ష్మమ్మ, ఐషా సిద్ధిక, మహమ్మద్ అమీన్, చేపూరి హైమావతి పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కౌన్సిలర్



**ముద్ర, మోత్కూరు :** వనమహోత్సవంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ అన్నెపువాడ లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రోడ్ల వెంట పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పచ్చదనం పెంపొందించడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాచర్ల సంధ్య రాణి ,అసిస్టెంట్ వార్డ్ ఆఫీసర్ ఎడ్ల నరేందర్, నక్క రాజు, కనుకు సతీష్, కారుపోతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 74 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 47, సర్వే ల్యాండ్స్ 5, ఉపాధి కల్పన 3, గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ 2, మున్సిపాలిటీ 2, ఎంపీడీవోలు 2, బీసీ వెల్ఫేర్ 2, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, సంక్షేమ, ఉద్యానవన, ఎల్.డి.యం , చేనేత మరియు జౌళి, మార్కెటింగ్, కోపరేటివ్, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రియల్ హీరో రేవంత్‌రెడ్డి



**ముద్ర, మోత్కూరు:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని.. రియల్ హీరో అని దాచారం సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం అన్నారు. సోమవారం గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత సన్నబియ్యం వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ముఖ్యమంత్రిపై 'బ్రోకర్' అంటూ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చదువుకున్న వ్యక్తిగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన అలాంటి పదాలు ఉపయోగించడం సరికాదన్నారు.

## ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం

### ఎస్పీ నరసింహ



**ముద్ర, సూర్యాపేట:** పోలీసు కార్యాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.డీఎస్పీ దర్యాప్తు అధికారిగా వ్యవహరించే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, పోక్సో కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. చట్ట ప్రకారం నిర్దేశించిన గడువులోగా కేసుల దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచించారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు సిబ్బంది పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిరంతర తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడంతో పాటు రోడ్డు భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, మహేష్, అనిల్ రెడ్డి, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, డీసీఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణికి సన్మానం

### వివిధ ప్రజా, కుల సంఘాల నాయకుల మర్యాదపూర్వక భేటీ



**ముద్ర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి కే. లతను సోమవారం వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధికారిణి కే. లతను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అర్హులైన ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సామాజిక వర్గాల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్–ఎంఎస్పీ జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, దళిత సామాజిక నాయకులు, పీపుల్ ఫౌండేషన్ ఛైర్మన్ యాతాకుల సునీల్, నాయి బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెంలో కాంగ్రెస్ నూతన కార్యాలయం ప్రారంభం

### మండల అధ్యక్షుల మార్పుపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు
### ఎమ్మెల్యే మందుల సామేల్



**ముద్ర, తుంగతుర్తి:** సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అరవపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు డప్పు కళాకారులు, మహిళల కోలాటాలతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ పదవీకాలం పూర్తయ్యే వరకు కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా తనకు తెలిపారని పేర్కొన్నారు.కొంతమంది మండల కాంగ్రెస్ అధ్యక్షుల మార్పు ఉంటుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ఇలాంటి దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. పార్టీ క్యాడర్ అంతా ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు సజావుగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. నూతనకల్, మద్దిరాల మండలాల్లో 70 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 3 వేల ఎకరాల సీలింగ్ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించి రైతులను హక్కుదారులుగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలకు తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిహతంగా ముందుకు సాగుతోందని, రానున్న కాలంలో రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయుటకు సెప్టెంబర్ 1 విద్రోహ దినంగా ప్రకటించిన ఉద్యోగ జేఏసీ ఆదేశాలను అమలు చేయాలి అని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ పిలుపునిచ్చారు. సిపిఎస్ అనే మహమ్మారి వలన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం భవిష్యత్తు అంధకారమయం కానున్నదని సాక్షాత్తు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేస్తామని తెలిపిన సంఘటనలు ఉన్నాయని చెప్పారు. రెండున్నర సంవత్సరాలు పైబడిన నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఉద్యోగులు మన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తప్పకుండా ఓ పి ఎస్ అమలు చేయుటకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులమై ఈ సెప్టెంబర్ 1 విద్రోహ దిన కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
మంగళవారం 01.09.2026
www.mudranews.in | @mudranews



**ప్రాణాయామం :**
శ్వాసపై దృష్టి పెట్టండి. ప్రాణాయామం చేసేటప్పుడు శ్వాసపై పూర్తిగా దృష్టి కేంద్రీక రించండి. ఇది మనసు ప్రశాంతంగా మారేందుకు సహాయపడవచ్చు.



# రోడ్డు కోసం.. బీఆర్ఎస్ పోరుయాత్ర

**వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డుకు తక్షణమే నిధులు విడుదల చేయాలి**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర డీఆర్వోకు వినతిపత్రం**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ జిల్లాలో రోడ్ల పరిస్థితిపై పోరు యాత్ర చేస్తోంది. మొన్న మెదక్ నియోజకవర్గం చల్మెడ రోడ్డు కోసం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. సోమవారం వెల్దుర్తి–పిల్లి కొట్టాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల రవాణా కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ మహా పాదయాత్ర నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, వెల్దుర్తి శివంపేట, మెదక్, కుల్చారం మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శివంపేట మండలం పోతులగూడెం నుంచి కలాన్ శెట్టిపల్లి వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి కార్ల ర్యాలీగా మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. డీఆర్వో అంబదాసు రాజేశ్వర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.నిధులు మంజూరైనా ఎందుకు చేయడం లేదు: సునీత రెడ్డిన ర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వెల్దుర్తి–పిల్లికొట్టాల రహదారి అధ్వానంగా మారడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గంలోని గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపారం తదితర అవసరాల కోసం ఈ రహదారిపైనే ఆధారపడుతు న్నారని పేర్కొన్నారు. రహదారి పరిస్థితి అధ్వానంగా ఉండటంతో వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతు న్నాయని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో వెల్దుర్తి–పిల్లి కోటల్ రోడ్డుకు రూ.13 కోట్ల రూపాయలు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినా పనులు ఎందుకు చేపట్టడం లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే వి.సునీతా లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 4.95 శాతం అదనపు మొత్తంతో టెండర్ పూర్తయిందని, అయినా పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మంజూరైన 40 కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కాదని రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే విమర్శలు మాని రోడ్ల రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన అనేక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొడుతున్నారని విమర్శిం చారు. ఈ గ్రామానికి వెళ్లిన తన హయాంలో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకా లు దర్శనమిస్తాయని తెలిపారు. వెల్దుర్తి – పపిల్లికొటాల రోడ్డు అయ్యేంతవర కు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చ రించారు. పాదయాత్రలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షులు చంద్ర గౌడ్, శివ్వంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణ, మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తోట నర్సింలు, నర్సింలు, ప్రతాప్ రెడ్డి, రమేష్ చందర్, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అక్కన్న - మాదన్న ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**ముద్ర, బీబీనగర్ :** బీబీనగర్ మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో గల అక్కన్న – మాదన్న ఆలయాలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర ఆలయంలో పంచామృతాభిషేకం, రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఉప సర్పంచ్ భవాని కరుణాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కందాడి రవణమ్మ బాల్రెడ్డి, ధర్మకర్తలు బాధని ఆంజనేయులు గౌడ్, చెవుల సురేందర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ రెడ్డి, టీజీ రవీందర్ సింగ్, పచ్చిమట్ల బాలరాజు గౌడ్, మునిగాల సంజీవ వార్డు సభ్యులు మునిగాల కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి జాంగిర్, మాజీ చైర్మన్ కవడపు శివారెడ్డి ,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, వెంగళ భూపాల్ రెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి, కందాడి లక్ష్మారెడ్డి,వెంగళ ప్రతాపరెడ్డి, దండెం వెంకటేష్, దండెం రవీందర్, చెవుల పద్మరెడ్డి, ఆకుల వేణు, పచ్చిమట్ల వెంకటేష్, పచ్చిమట్ల వంశీ గౌడ్, బొమ్మల రమారం మండల నాయకులు పాల్గొన్నారు.

## తమిళనాడు సీఎంను కలిసిన ఎంపీ చామల




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** చెన్నైలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టడీ టూర్ లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత తమిళనాడు సీఎం విజయ్ తో ఎంపీ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అంశాలపై సీఎం విజయ్ తో చర్చించారు.

## సబ్ జైలు ఆకస్మిక తనిఖీ



**ముద్ర, దేవరకొండ:** దేవరకొండ ఉప కారాగారాన్ని సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కే.అనిత సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఖైదీలతో మాట్లాడారు.సబ్ జైలు లోని ఆహార పదార్థాలు, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న వారు ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జైలులోని స్థితిగతులను ఖైదీలకు ఎలాంటి వసతులు కల్పించారని జైలు పర్యవేక్షణ అధికారి హర్ష వర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో వారి వెంట వారి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఉమామహేశ్వర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఎస్ శ్రీకాంత్,వి రమేష్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్, పైళ్ల చిత్రపటానికి పాలాభిషేకం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** పట్టణంలోని సింగన్నగూడెంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సామూహిక గృహప్రవేశం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు సోమవారం కేసిఆర్, పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ప్రతి ఒక్కరికి సొంత ఇండ్లు నిర్మించాలని కలతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన, కృషితో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో 444 గృహాలను నిర్మించి నిజమైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో నిర్ణయించి పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. అంతలోనే ఎన్నికల కోడ్ కారణంగా కొంత 10 శాతం పనులను చేయలేకపోవడం అనంతరం జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ లబ్ధిదారుల పక్షాన అనేక మార్లు పోరాటాలు చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత అని చెప్పి కొంతమందిని గృహప్రవేశాలు చేయించడం జరిగిందన్నారు.

## ఇంగ్లిష్ వర్క్‌బుక్ రూప కల్పనలో ప్రతిభ



**ముద్ర, మోత్కూర్:** రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి(ఎస్ సి ఈ ఆర్ టి) 8వ తరగతి ఇంగ్లిష్ వర్క్‌బుక్ రూప కల్పనలో భాగస్వామ్యం అందించినందుకు మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మేకల శశికుమార్‌కు ప్రశంసా పత్రం, సన్మానం అందించారు.2026–27 విద్యా సంవత్సరానికి రూపొందించిన 8వ తరగతి ఇంగ్లిష్ వర్క్‌బుక్‌లో కంటెంట్ డెవలపర్‌గా ఆయన సేవలందించారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, అంతర్లీన శక్తులను వెలికితీసే విధంగా డిస్కవర్ ది ట్రెజర్ విత్ ఇన్ యుఅనే కవిత 8వ తరగతి ఇంగ్లిష్ వర్క్‌బుక్‌లో చోటు దక్కించుకుంది. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించడంతో పాటు సమాజాన్ని ధైర్యంగా ఎదుర్కొనేలా, వ్యక్తిత్వ వికాసం సాధించేలా ఈ కవిత ప్రేరణ నిస్తుంది. ఎస్ సిఈఆర్ టిఆధ్వర్యంలో రూపొందిన ఈ వర్క్‌బుక్‌కు కంటెంట్ డెవలపర్‌గా ఎంపికై పాఠ్యాంశ రూప కల్పనలో తన వంతు కృషి చేసిన మేకల శశికుమార్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ సిబ్బంది సోమవారం అభినందించారు. రాష్ట్ర స్థాయి స్కర్ట్ కార్యక్రమంలో కంటెంట్ డెవలపర్‌గా భాగస్వామ్యం కావడం పాఠశాలకు, విద్యార్థులకు గర్వకారణమని ప్రధాన ఉపాధ్యాయులు డి అరవింద నాయుడు అన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిసి,ఎస్సీ,ఎస్టీ జేఏసీ, డీస్పీ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల శాంతి కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కువినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నదని ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా బీసీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలలో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లింగస్వామి, జలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీకాంత్, కార్యదర్శులు బిఆర్ సాయి కుమార్, ఏ.సురేష్, కె.సాయి కిరణ్, వెంకటేష్, చెక్క సాయి కుమార్, కె,గణేష్ పాల్గొన్నారు.

## రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణి




**ముద్ర, దేవరకొండ:** కొండ మల్లెపల్లి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్గా పనిచేస్తున్న టువంటి వీరబాబు తన సొంత ఖర్చులతో పది మంది టీబి రోగులకు న్యూట్రిషన్ కిట్లను వైద్యురాలు డా. ఉషారాణి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా రోగులు వీరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మందులతో పాటు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం ద్వారా రోగాన్ని త్వరగా నయం చేసుకోవచ్చని డా. ఉషారాణి రోగులకు సూచించారు. ఈకార్యక్రమంలో టీబి వైద్యులు మల్లిఖార్జున్, ఎన్ఎస్ సైదులు, వసంత, హెల్త్ సూపర్వైజర్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రవి, ఫార్మసిస్ట్ లక్ష్మణ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డ్ కు ఎంపికైన యేకుల సురేష్




**ముద్ర, దేవరకొండ:** కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, బహుజన నాయకులు, సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేకుల సురేష్ ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం వేదికగా అకాడమీ జాతీయ కమిటీ యేకుల సురేష్‌కు అధికారిక ఎంపిక పత్రాన్ని మరియు పూలగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపింది. నల్గొండ జిల్లాకు చెందిన యేకుల సురేష్ ఎన్నో ఉన్నత విద్యలను అభ్యసించారు. గ్రాడ్యుయేషన్ తర్వాత న్యాయశాస్త్రంలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన యేకుల సురేష్, విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత పట్ల చైతన్య స్ఫూర్తితో పనిచేస్తూ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల భావజాల వ్యాప్తికి కృషి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ ద్వారా నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యేకుల సురేష్, అంబేద్కర్ బోధించిన లక్ష్య సాధనకు విద్యే మూలం అనే మార్గాన్ని నమ్మి ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, విధులపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సమతా సైనిక్ దళ్ వేదికగా, మరియు రాజ్యాంగ పరిరక్షణ నాయకులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. యేకుల సురేష్ అందిస్తున్న ఈ సేవా తత్పరతను పరిగణనలోకి తీసుకుని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆయనను ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించబోయే 'బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్' వేడుకలో ఈ అవార్డును అధికారికంగా ప్రధానం చేయనున్నారు. దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా మేధావులు, కవులు, రచయితలు మరియు ప్రతినిధులు హాజరయ్యే ఈ వైభవపేతమైన మహాసభలో యేకుల సురేష్‌ను ఘనంగా సత్కరించనున్నారు. సురేష్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పోలీస్ అధికారులకు రాష్ట్ర పోలీసు సేవా పతకాలు ప్రదానం



**అభినందించిన సీపీ సునీల్ దత్**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 31 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకాలను ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 15 మంది అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రదానం చేశారు. కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పతకాలు సాధించిన వారిని సీపీ చేతుల మీదుగా ఘనంగా అభినందించారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో అందిస్తున్న అత్యుత్తమ సేవలకు గాను ఈ పురస్కారాలు లభించాయని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సీపీ ఆకాంక్షించారు.ఈ పతకాలలో అడిషనల్ డీసీపీ బి. రామానుజం, ఏఆర్ హెచ్‌సీ వి. భిక్షపతి, హెచ్‌సీ కె. సూర్యప్రకాష్ రెడ్డి అత్యుత్తమ సేవా పతకాలు అందుకోగా, మరో 12 మంది సేవ పతకాలను స్వీకరించారు. సేవ పతకాలు పొందిన వారిలో ఎస్ఐ కె. నాగేంద్రరావు, ఏఎస్ఐలు ఎన్. రామిరెడ్డి, బి. సుందర్ రావు, ఏఆర్ఎస్ఐలు ఎమ్‌డీ హలీమ్, జి. భాస్కర్ రావు ఉన్నారు. అలాగే హెడ్ కానిస్టేబుళ్లు ఎం. వెంకటేశ్వర్లు, టి. హరిచరణ్ సింగ్, ఎస్‌కే మదార్ సాహెబ్, ఐ. ప్రభాకరరావు, సీహెచ్ రామారావులతో పాటు కానిస్టేబుళ్లు జె. కృష్ణ, డి. సుశీల్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొని పతకాలు సాధించిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## బాలిక సంరక్షణ అందరి బాధ్యత

**కలెక్టర్ ప్రతిమా సింగ్**
**బేటీ బచావో –బేటీ పడావోపై కలెక్టరేట్‌లో ఘనంగా రాఖీ వేడుకలు**



**ముద్ర ప్రతినిధి, మెదక్:**రాఖీ పౌర్ణమి సందర్భంగా బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా స్థాయి అధికారులకు రాఖీలు కట్టి, బాలికల రక్షణ, విద్య, సమానత్వం, సాధికారతకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలనే సందేశాన్ని అందించారు.కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... బాలికల హక్కులు, భద్రత, విద్య భవిష్యత్ అభివృద్ధికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి విద్యను ప్రోత్సహించడం, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత పిలుపునిచ్చారు. రాఖీ వేడుకల ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధంతో పాటు బాలికల భద్రత గౌరవాన్ని కాపాడాలనే సామాజిక బాధ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని "బాలికలను రక్షిద్దాం – బాలికలను చదివిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న రకం ధాన్యానికి 500 బోనస్



**ముద్ర, మోత్కూరు:** ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న ధాన్యం వరి రకాలకు బోనస్ (క్వింటాల్ కి 500 రూపాయలు ) పొందడానికి రైతులు పాటించాల్సిన ముఖ్య విషయాలను మండల వ్యవసాయ అధికారిణి వి కీర్తి ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది.వరి సన్న ధాన్యం పండిస్తున్న రైతులు అందరూ దయచేసి విత్తనం కొన్న డీలర్ వద్ద పట్టాదారు పాసు పుస్తకం కాపీలతో సంప్రదించి సన్న ధాన్యం పేరు, కొన్న బస్తాలను నమోదు చేయించుకోవాలి.రైతు,రైతు వద్ద ఉన్న ధాన్యాన్నే విత్తనం గా వాడితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి సన్న ధాన్యం వరి వేసినట్లు నమోదు చేయించుకోవాలి.రైతులందరూ అవకాశం వినియోగించుకోగలరని తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న ధాన్యం వరి రకాలు బిపిటి5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కేఎన్ఎం1638, వరంగల్ 44, కే ఎన్ ఎం 7715, హెచ్ఎంటి సోనా జైశ్రీరామ్.మోత్కూరు, అనాజిపూర్, పనకబండ, బిజిలాపురం రెవెన్యూ గ్రామాలు ఏఈఓ ఆర్ సింహప్రసాద్ 6305215765, పాటిమట్ల, కొండగడప , సదర్శపూర్, దాచారం రెవెన్యూ గ్రామాలు ఏఈఓ జి సోమప్ప 6305215766, దత్తపగూడెం, పాలడుగు, పొడిచేడు, ముసిపట్ల రెవెన్యూ గ్రామాలు ఏ ఈ ఓ కళ్యాణి 6305215776 ను సంప్రదించగలరనీ ఆమె పేలిపారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg. No. TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555